www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 11 డిసెంబర్ 2022
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



ఆత్మకూరులో సిఐటియు 11వ మహాసభల సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన దృశ్యం

బాలికలు స్వయం కృషితో ఎదగాలి..! వార్త 6వ పేజీలో..

కార్మికుల సమరశీల పోరాటాలు..!

○నేడు, రేపు సిఐటియు మహాసభలు ○నేడు ర్యాలీ, బహిరంగ సభ ○సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ హాజరు

కార్మికుల హక్కుల సాధనకోసమై అలుపెరగని పోరాటం చేస్తున్న సిఐటియు నేడు, రేపు 11వ జిల్లా మహాసభలను ఆత్మకూరు పట్టణంలో నిర్వహిస్తున్నారు. ప్రతి మూడేళ్లకోసారి జరిగే ఈ సభలో పోరాటాలు సమీక్షించుకొని, భవిష్యత్తు కార్యచరణ సిద్ధం చేసుకుంటారు. ప్రధానమైన తీర్మానాలను ఈ సభల్లో ప్రవేశపెట్టనున్నారు. నేడు మధ్యాహ్నం 2.30 గంటలకు ఆత్మకూరు పట్టణంలో కార్మికుల ర్యాలీ నిర్వహిం చనున్నారు. బహిరంగసభ జరుగుతోంది. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ మహాసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. మూడు రోజుల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పోరాటాల పురిటిగడ్డ సింహపురి కార్మిక పోరాటాలకు పెట్టింది పేరు. అనేక ఉద్యమాలు నిర్వహించి విజయం సాధించారు. గత మూడేళ్ల నుంచి జిల్లా వ్యాపితంగా అనేక కార్మిక ఉద్యమాలు నిర్వహించారు. ఎపి జెన్‌కో ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం సాగిస్తున్నారు. ప్రతి రోజూ ఆందోళన నిర్వహించి కార్మికులకు భరోసా కల్పించారు. సిఐటియు పోరాట ఫలితంగా ప్రభుత్వం ప్రయివేటీకరణకు వేగంగా అడుగులు వేయలేక పోతుంది. కృష్ణపట్నం పోర్టు కార్మికుల సమస్యలపైనా అదే స్థాయిలో ఉద్యమించారు. సెజ్‌ల్లో కార్మిక చట్టాలు అమలు చేయాలని పోరాటాలు నిర్వహించారు. కోవూరు చక్కెర పరిశ్రమను పున:ప్రారంభించాలని ఎప్పటి నుంచో సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు, రేపు ఆత్మకూరు పట్టణంలో సిఐటియు 11వ జిల్లా మహాసభలు నిర్వహించనున్నారు. అందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నా సిఐటియు నాయకులు, కార్యకర్తలు మహాసభ ఏర్పాట్లు చేస్తున్నారు. మహాసభల సందర్భంగా ఈనెల 9,10,11 మూడు రోజులు ఆత్మకూరు రాఘవేంద్ర కళ్యాణమండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాల్లో విద్యార్థులకు వ్యాసరచన, నాటికల పోటీలు నిర్వహించారు. మూడు రోజులపాటు ఎంతో ఘనంగా ఈ ఉత్సవాలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో సిఐటియు మహాసభల ఉత్సాహం నెలకొంది.

మహాసభల వేదిక వద్ద స్వాగత తోరణం

నేడు ర్యాలీ, బహిరంగసభ

సిఐటియు జిల్లా 11వ మహాసభ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. నేటి మధ్యాహ్నం 2.30 గంటలకు స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతర అక్కడ బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. 12వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక రాఘవేంద్ర కళ్యాణ మండపంలో ప్రతినిధుల సభ జరుగనుంది. జిల్లా నలుమూలల నుంచి 325 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. సభలో పలు కీలక తీర్మానాలు ప్రవేశపెట్టనున్నారు. చివరిగా నూతన నాయకత్వాన్ని మహాసభ ఎన్నుకోనుంది.

మాండూస్ 'గండం' తప్పింది..!

◆కోవూరులో వ్యక్తి మృతి ◆సోమశిల నుంచి నీరు విడుదల ◆పలు ప్రాంతాలు జలమయం

మాండూస్ తుపాను గండం తప్పింది. తుపాన్ దిశ తిరగడంతో జిల్లాకు ప్రమాదం తప్పింది. ఈదురు గాలులకు అక్కడక్కడ కరెంట్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. కలెక్టర్, ఎస్‌పి, ఎప్పటికప్పుడు తుపాన్‌ను పర్యవేక్షించారు. సోమశిలకు భారీగా నీరు చేరింది. ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేశారు. నెల్లూరు నగరంతోపాటు, పలు ప్రాంతాలు వర్షపు నీటితో నిండిపోయాయి. మనుబోలు, వెంకటాచలం, నెల్లూరు తదితర ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరాయి. పడుగుపాడు వద్ద విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి చెందారు. మున్సిపల్ కమిషనర్ హరిత నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. శ్రామికనగర్‌లో వర్షపు నీరు చేరింది. మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉండడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మండూస్ తుపాన్ తీరందాటింది. మూడ్రోజుల నుంచి ప్రజలను భయపెట్టిన తుపాన్ శనివారం చెన్నయ్- శ్రీహరికోట మధ్య తీరందాటింది. అటు నుంచి దిశ మార్చుకోవడంతో జిల్లాకు తుపాన్ గండం తప్పింది. జిల్లాలో కుండపోతగా వర్షం కురుసింది. కుండపోత వర్షంతో జిల్లా ప్రజల జనజీవనం స్తంభించింది. వర్షాల కారణంగా రైతులు వేసిన నారుమళ్లలోకి వర్షపు నీరు చేరింది. ప్రస్తుతం ఇబ్బంది లేకపోయినా వర్షాలు కొనసాగితే మాత్రం నారుమళ్లు దెబ్బతినే అవకాశం ఉంది. శుక్రవారం నుంచి కురుస్తోన్న భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ నీటమునిగాయి. నెల్లూరు నగరంలో మన్సూర్ నగర్, శ్రామికనగర్, జనార్ధన్‌రెడ్డి కాలనీ పలు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలో చేరింది. భారీ వర్షం కారణంగా జిల్లాలోని వాగులు, వంకలు పొంగుతున్నాయి. సోమశిలకు భారీగా వర్షపు నీరు వస్తుంది. ఇన్‌ఫ్లోను దృష్టిలో పెట్టుకొని కిందకు నీటిని విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ హరిత పర్యటించారు. సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. కోవూరు మండలం, ఇనమడుగు గ్రామంలో విద్యుత్‌షాక్‌తో శ్రీనివాసులు (33) మృతి చెందారు. జిల్లాలోని చెరువుల దగ్గర పెద్దఎత్తున పోలీసులు, రెవెన్యూ సిబ్బందిని మోహరించింది. రెండు రోజుల ముందు నుంచే తుపాన్ ప్రభావం ఉంటుందని తెలియడంతో అధికారులు కలెక్టర్ చక్రధర్‌బాబు కంట్రోల్

భారీ వర్షాలకు నెల్లూరులో తెగిపోయిన రోడ్డు

రూములను ఏర్పాటు చేశారు. భారీ వర్షాలు జిల్లా వ్యాప్తంగా అధిక ప్రభావం చూపాయి. రోడ్లన్నీ జలమయమయ్యాయి. అల్లూరులోని రెండు విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. వరికుంటపాడులో విద్యుత్ తీగలు తెగి నాలుగు గొర్రెలు మృతిచెందాయి. దగదర్తిలో పిల్లివాగు తెగిపోవడంతో రోడ్డుపైకి నీరు చేరాయి. దాంతో ఇరు గ్రామాలకు రాకపోకలు ఆగాయి. అల్లూరు మండలంలో పొలాలు నీటమునిగాయి. నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్, ఆత్మకూరు బస్టాండ్‌లలోని అండర్ బ్రిడ్జిల వద్ద వర్షపు నీరు అగిపోయాయి. దాంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.నెల్లూరు నగరంలోని భిక్షగాళ్లకు స్వచ్ఛంద సంస్థలు భోజన ప్యాకెట్లు, దుప్పట్లు పంపిణీ చేశాయి. నెల్లూరు నగరంలోని 16వ డివిజన్‌లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఆ ప్రాంత కార్పొరేటర్ పరిశీలించిన పాపాన పోలేదని ఆ ప్రాంతవాసులు సిపిఎం నాయకులకు చెప్పారు. వెంటనే నాయకులు ఆ ప్రాంతాన్ని సందర్శించి ఆ ప్రాంతవాసుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పశువుల కాపరులను బయటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉందని చెప్పారు.శుక్రవారం రాత్రి 8.30 గంటల నుంచి శనివారం రాత్రి 8గంటల వరకు 57.6 మి.మి. వర్షపాతం నమోదైంది.తుపాను ప్రభావిత గ్రామీణ ప్రాంతాలలో శని, ఆదివారాలు రెండు రోజుల పాటు కలెక్టర్ పర్యటించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తుపాన్‌ను పర్యవేక్షించారు మాండౌస్ తుపాను కారణంగా కురుస్తోన్న భారీ వర్షాలపై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితులను సమీక్షించారు. రెండు రోజులు గ్రామాల్లో పర్యటించాలని, వర్షపు నీరు తొలగిన తర్వాత నష్టం అంచనాకు ఎన్యుమరేషన్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. టెలీకాన్ఫరెన్స్ లో కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు పాల్గొని, జిల్లాలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తీసుకున్న చర్యలను వివరించారు

సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 16వ డివిజన్ పరిధిలోని గుర్రాల మడుగు సంఘంలో తుపాను వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. మూడు రోజుల నుంచి కురుస్తోన్న భారీ వర్షాల వల్ల ఇళ్లల్లోకి నీరు వచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం నాయకులు కాయం శ్రీనివాసులు అన్నారు 16వ డివిజన్లోని గుర్రాలు మడుగు, ఆదిత్య నగర్ ప్రాంతాలలో సిపిఎం పర్యటించింది. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నెల్లూరు నగర ఎమ్మెల్యే 16 డివిజన్ కార్పొరేటర్ మూడు రోజుల నుంచి వర్షాలు పడుతుంటే ప్రజల దగ్గరకు వచ్చి సమస్యను తెలుసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు.నాయకులు ఏలూరు భాస్కర్, అరవ కుమార్, సంపూర్ణమ్మ, అరకోణం నాని, మస్తానమ్మ, పద్మమ్మ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం..

ప్రజాశక్తి-రాపూరు : మండలంలోని ఆకిలి వలస పంచాయతీ పరిధిలోని ఓబులాయ పల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ బాషా ఇటీవల మతి చెందడంతో విషయం తెలిసిందే. వెంటనే బండి వేణుగోపాల్ రెడ్డి మతుడు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తన తండ్రి జ్ఞాప కార్థంగా బండి కష్ణారెడ్డి ఆపన్న హస్తం..మతుడు కుటుంబ సభ్యులకు అందజేశారు. లకాక్కుల శ్రీరాములు, గంటల నరసయ్య, మురాల రత్నయ్యలు ఉన్నారు.

సేవా పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రపంచ మానవ హక్కుల సంఘం జాతీయ చైర్మన్ మోరం రెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక టౌన్‌హాల్లో శనివారం నిర్వహిం చారు. ఆ సంస్థ జాతీయ చైర్మన్ సుబ్బారెడ్డి సమాజ సేవ పురస్కారాలను వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి వారి ప్రతిభకు ఉత్తమ అవార్డుల ప్రదానం చేశారు. గుండాల నరేంద్ర బాబు చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ప్రపంచ మానవ హక్కుల సంఘం జాతీయ చైర్మన్ మోరం రెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ ద్వారా ఉత్తమ సమాజ సేవ పురస్కారం అందుకున్నారు. సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ పాల్గొన్నారు. కందుకూరు పట్టణానికి చెందిన శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులుకు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘ మీడియా చైర్మెన్ చక్కా వెంకట కేశవరావుకు సేవా పురస్కారాలను అందజేశారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు డివిజన్ జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పు చెరువు రోడ్డు టిఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ సమీపంలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్ నిరుపేద విద్యార్థులకు దుప్పట్లతోపాటు బిస్కెట్ ప్యాకెట్స్ శనివారం పంపిణీ చేశారు. సేవాసమితి కార్యదర్శి శీలం వెంకటేష్ మాట్లాడారు. విశ్వ, మైత్రేశ్, నితీష్ పాల్గొన్నారు.

నెల్లూరు : మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీనగర్ ప్రాంతంలోని గీతామయి వృద్దుల ఆశ్రమంలో శ్రీ రామరాజు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సినీ దర్శకుడు మహేష్ చంద్ మాట్లాడారు.

12న శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -ఉలవపాడు : పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై ఈనెల 12న సర్పంచులు, కార్యదర్శులకు ఈనెల 12న శిక్షణ ఉంటుందని ఎంపిడిఒ కార్యాలయ అధికారులు వెల్లడించారు. 12న కరేడు, చాగొల్లు, వీరేపల్లి, పెద పట్టపు పాలెం, చాకిచర్ల, రామాయపట్నంపంచాయతీలకుకు 13న ఆత్మ కూరు, బద్దిపూడి, భీమవరం, మన్నేటికోట, కష్ణాపురం, ఉలవపాడు గ్రామ పంచాయతీలకు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఉంటుందన్నారు.

పెంచలకోనలో అభిషేకం

ప్రజాశక్తి-రాపూరు : స్థానిక పెంచలకోన క్షేత్రంలో పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారికి ఉదయం గం.4.00 లకు మూలమూర్తికి అభిషేకం, కళ్యాణోత్సవం శనివారం జరిగింది. శ్రీవార్లను తిరుచ్చి పల్లకిలో వేంచేపు చేసి వేదపండితుల మంత్రోచ్ఛారణలతో ప్రధాన అర్చకుల ద్వారా ఆస్థాన సేవను(ఊంజల సేవ)మంగళ వాయిద్య, వైభవంగా నిర్వహించారు.

ఎస్‌పిని కలిసిన హెచ్‌సిలు

నెల్లూరు : పోలీసు శాఖలో కానిస్టేబుల్స్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల హెడ్‌కానిస్టేబుల్స్‌గా ఉద్యోగోన్నతి పొందిన పలువురు హెచ్‌సిలు ఎస్‌పి సిహెచ్ విజయరావును మర్యాదపూర్వకంగా కలిశారు. కానిస్టేబుల్స్‌గా పనిచేస్తూన్న ఏడుగురుని హెడ్ కానిస్టేబుల్స్‌గా ఉద్యోగోన్నతి కల్పించమే కాకుండా ఖాళీల ఆధారంగా వారు కొరుకున్న ప్రాంతంలో పోస్టింగ్స్ ఇచ్చారు. హెడ్‌కానిస్టేబుల్స్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారు ఎస్‌పిని కలిశారు.

జెసి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : జెసి కలెక్టర్ కూర్మానాధ్ శనివారం తోటపల్లిగూడూరు మండల తాసిల్దార్ కార్యాలయానికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన తుపాన్ ప్రభావం గురించి తహశీల్దార్ హమీద్ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాల్లో అలెర్ట్ గా వుండాలని అయన సూచించారు. అనంతరం వివిధ రికార్డులు పరిశీలించారు. సూచనలు చేశారు. ఎంపీడీఓ కన్నం హేమలత ఉన్నారు.

మేం చెప్పింది చేశాం..పాత బకాయిలిచ్చాం..

చంద్రబాబు విమర్శలకు అర్థం లేదు.. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రైతులకు తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేశామని, గత ప్రభుత్వంలో రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు తమ ప్రభుత్వం చెల్లించిందని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు రైతుల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రైతులు ఆత్మహత్య మద్దతు ధర లేకపోవడం, నిరాశతో ప్రజలు చనిపోయారని ట్విట్టర్ చేశారన్నారు. 2014-19 మధ్య చంద్రబాబు పాలన, తరువాత కారణంతో రైతుల ఆత్మహత్య చేసుకున్నారని చెప్పామన్నారు. తమ ప్రభుత్వం రైతుల ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకున్నామన్నారు. టిడిపి హయాంలో ఐదేళ్లలో 1623 కరువు మండలాలు ప్రకటించారు. సంవత్సరానికి 326 చొప్పున ప్రకటించారు. ఒక్కసంవత్సరమైనా తాము అధి కారంలోకి వచ్చాక ఒక్క కరువు మండలం లేదన్నారు. కరువున్న సమయంలో రైతుల ఆత్మహత్యలు తగ్గాయా ? కరువు లేనప్పుడు రైతుల ఆత్మహత్యలు పెరిగాయా ? అని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారని, ఎందుకు చేయలేదన్నారు. రైతుల రుణాల విషయంలో రూ.87,612 కోట్లు అసలు, వడ్డీతో కలిసి 1.12 లక్షల కోట్లలో రుణమాఫీ చేశారన్నారు. కేవలం 15 వేల కోట్లు కన్నా రుణమాఫీ చేయలేదన్నారు. బంగారంపై తెచ్చిన రుణం మాఫీ చేస్తామన్నారు. అది ఏమైందన్నారు. రైతు వ్యతిరేక నిర్ణయాలతో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. టిడిపి తీసుకున్న ప్రతి నిర్ణయం రైతుల అప్పులు ఊబిలో కూరుకుపోడానికి కారణమన్నారు. ఒక్క హామీ కూడా చంద్రబాబు తీర్చలేదన్నారు. జగన్ ఇచ్చిన ప్రతి మాట నిలబెట్ట కున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం ఎప్పుడు ప్రాజెక్టులు నిండలేదని, తాము అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల్లో నీరు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. ముందుగానే సాగునీరు అందిస్తున్నామన్నారు. సగటున 14 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అధికంగా ఉత్పత్తి అవుతున్నాయన్నారు. రైతు భరోసా ఇస్తున్నాం, నష్టపరిహాం ఇస్తున్నాం. పంట బీమ పథకానికి రూ.715 కోట్లు రైతులు కట్టిన ప్రీమియంతో కలిపి మూడేళ్లలో రూ.6684 కోట్లు తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహాం దోచుకున్నారని విమర్శించారు. రూ.1831 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ, వడ్డీ రాయితీ రూ.1130 కోట్లు, చెల్లించామన్నారు. చరిత్రలో ఎప్పుడు జరగని విధంగా తాము రైతులకు చెల్లించామన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన అబద్దాలు రైతులు నమ్మే పరిస్థితి లేదన్నారు. రైతుల ఆత్మహత్య చేసుకుంటే పరిహారం కోసమని చెప్పారన్నారు. ఎన్‌సిఆర్‌బి చెప్పిన దానిని వక్రీకరిస్తున్నారన్నారు. ఆత్మహత్య చేసుకున్న 474 మందికి రైతులకు రూ.5 లక్షలు చొప్పున చంద్రబాబు ప్రకటించారు. అది ఇవ్వలేదన్నారు.తాము రూ.7 లక్షలు పెంచామన్నారు. అంతా కలిపి తాము రూ.23 కోట్లు తమ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. చంద్రబాబుకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. తాము చెప్పింది చేశామని రైతుల కోసం ఎంతైనా ఖర్చు పెడుతామన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి 'కాకాణి'

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు సిఎస్ ఆదేశం

ప్రజాశక్తి-నెల్లూరు : తుఫాను ప్రభావిత గ్రామీణ ప్రాంతాలలో శని, ఆదివారం రెండు రోజుల పాటు కలెక్టర్ పర్యటించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. మండూస్ తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలపై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితులను సమీక్షించారు. రెండు రోజులు గ్రామాల్లో పర్యటించాలని, వర్షపు నీరు తొలగిన తర్వాత నష్టం అంచనాకు ఎన్యుమరేషన్ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సిఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ భారీ వర్షాలు పడిన ప్రాంతాల్లో వెంటనే శానిటేషన్ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సంచాలకులు డా. బిఆర్.అంబేద్కర్ సూచనలు చేశారు. జిల్లాలో 57.6 మిల్లీమీటర్ల వంతున సరాసరి వర్షపాతం నమోదైందని సిఎస్‌కు వివరించారు. కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు జిల్లాలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో తీసుకున్న చర్యలను వివరించారు.

కలెక్టర్ చక్రధర్‌బాబు

ముంచెత్తిన వర్షం


తోటపల్లిగూడూరు మండలం, కోడూరు బీచ్‌లో ఎగిసిపడుతున్న అలలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మాండూస్ తుపాన్ ప్రభావంతో జనజీవనం స్తంభించింది. మండలంలో గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. జోరు వర్షాలకు నిరుపేదల జీవన విధానం అస్తవ్యస్తంగా మారింది. మండలంలోని మల్లికార్జునపురం, వెంకన్నపాలెం, విలుకానిపల్లి, కోడూరు తదితర పంచాయతీల్లో గిరిజనులు, చల్లా యానాదుల కుటుంబాలు ఇబ్బందులు పడ్డారు. కోడూరు తీరంలో అలలు ఎగిసిపడ్డాయి.

వర్షంతో అవస్థలు

రాపూరు : పట్టణంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా కొన్ని ఊర్లలో చెరువులు నిండాయి. అనేకచోట్ల చిన్నచిన్న వాగులు, కాలువలు పొంగి పొర్లుతున్నాయి. ఈ వర్షాలకు స్థానిక ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది నేడు రేపు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ముమ్మరంగా సహాయక చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : మాండస్ తుఫాను నేపథ్యంలో నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ప్రభావానికి గురైన వివిధ ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలను చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. శనివారం భారీ వర్షాలకు వరద ప్రభావానికి గురైన లోతట్టు ప్రాంతాలైన స్థానిక సుందరయ్యకాలని, నక్కల గుంట, టెక్కేమిట్ట, మాగుంట లే అవుట్ అండర్ బ్రిడ్జ్ తదితర ప్రాంతాలను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరద నీటి ప్రవాహం జనావాసాల్లో ఆగిపోకుండా ఎప్పటికప్పుడు డ్రైను కాలువల్లో పూడికతీత పనులను చేపట్టాలని ఆదేశించారు.

డివిజన్లలో మేయర్ పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31,32,33 డివిజన్ ప్రాంతాల్లో మేయర్ స్రవంతి జయవర్ధన్ శనివారం పర్యటించారు. ఆమె మాట్లాడుతూ స్థానిక 33వ డివిజన్ ఎ, బి, సి బ్లాక్ లు , 31వ డివిజన్ చవటమిట్ట కాలనీ, శివాజీ నగర్లలో పర్యటించి తుఫాన్ కారణంగా సమస్యలేమైనా ఉంటే తనకు తెలియజేయాలని స్థానిక ప్రజలకు సూచించారు. మేయర్ మాట్లాడుతూ వర్షం కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మేయర్ వెంట ఏఎంసి చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, డివిజన్ ఇంచార్జ్ లు కరణం హజరత్ నాయుడు, బత్తల కష్ణ, అవినాష్, రఘు, సుబారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖకు రూ.1.50లక్షల నష్టం

నెల్లూరు : మాండౌస్ తుఫాను కారణంగా జిల్లాలో విద్యుత్తు సంస్థకు సుమారుగా రూ. 1.50లక్షల మేరకు నష్టం చేకూరి ఉంటుందని తాము భావిస్తున్నామని, పూర్తి సమాచారం సోమవారం నాటికి అందుతుందని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ టెక్నికల్ నందిమండలం వెంకట సుబ్బరాజుకు ఎస్ఈ బి.వెంకటసుబ్బయ్య తెలియజేశారు. శనివారం విద్యుత్ భవన్ లో మాండుస్ తుఫాన్ వల్ల విద్యుత్ శాఖ కు కలిగిన నష్టాలు విద్యుత్ సరఫరా పై జిల్లాలోని అధికారులతో కలిసి ఎన్.వెంకటసుబ్బరాజు విద్యుత్ భవన్ నుండి టెలి కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఎస్‌సి బి.వెంకట సుబ్బయ్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ బాల చంద్ర డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్,అశోక్ అసిస్టెంట్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

నెల్లూరు శివారు ప్రాంతాల్లో పర్యటిస్తున్న కమిషనర్ హరిత

మిజోరం గవర్నర్‌ను కలిసిన శ్రీకాంత్

ప్రజాశక్తి -కందుకూరు : మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుపై ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం రాయించిన ఒక్కగళం పుస్తకాన్ని విశాఖపట్నంలో జరిగిన ఓ ప్రయివేటు కార్యక్రమంలో మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబుకు అందజేశారు. ఈ పుస్తకాన్ని ఆయనకు తూర్పు రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అందజేశారు.

హరిబాబుకి పుస్తకం అందజేస్తున్న కంచర్ల శ్రీకాంత్

'రాళ్లపాడు'లో పెరిగిన నీటిమట్టం

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎడతెరిపిలేని వర్షం కురుస్తుంది. దీంతో రాళ్ళపాడు రిజర్వాయర్‌లో నీటి మట్టం 18.4కు చేరింది. శనివారం కందుకూరు డివిజన్లో 56.2మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల ఇప్పటికే సాగుచేసిన మినుము, మిర్చి వంటి పంటలకు నష్టం కలిగే అవకాశముందని ఏర్పడిందని రైతులు తెలిపారు.

డ్రెయిన్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి -కందుకూరు : మున్సిపాలిటీలోని 25వ వార్డ్ కేసరగుంట కాలనీలో సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. తుపాన్లు వస్తే ఇక్కడ నీళ్ళు వెళ్ళే మార్గము లేక చాలా ఇ బ్బందులు పడుతున్నామని తెలిపారు. 26వ వార్డ్ లోని చేపల మార్కెట్ లోని వ్యర్థాల నీళ్లు భయంకరమైన దురవాసన తో 25వార్డు గుండా ప్రవహి స్తున్నాయన్నారు. గతంలో ఎంఎల్ఎను కలిస్తే మున్సిపాలిటీకి నిధులు రాగానే సైడ్ కాలువ నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు.

కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 26.85 కోట్లు మంజూరు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు మున్సి పాలిటీని సర్వాంగ సుంధరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం రూ.26.85 కోట్లు నిధులు మంజూరు చేసిందని ఎంఎల్ఎ మానుగుట మహీధర్‌రెడ్డి తెలిపారు. శనివారం కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామాయపట్నం పోర్టు భూమి పూజ కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మున్సిపాలిటీకి నిధులు కావాలని తాను అడిగాను అన్నారు. రూ. 25 కోట్లు మంజూరు చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యయ అంచనాలు రూపొందించగా రూ.26.85 కోట్లు కావాల్సి వచ్చిందన్నారు. ఆ మేరకు ప్రతిపాదనలు పంపడంతో ముఖ్యమంత్రి మంజూరు చేస్తూ జిఒ విడుదల చేశారన్నారు. ఈ నిధులతో పట్టణంలో 30 వార్డులకు రోడ్లు, డ్రెయిన్లు మంజూరు చేస్తూ టెండర్లు పిలిచామన్నారు. శివారు ప్రాంతాలకు రెండు నుంచి మూడు కోట్లు ఒక్కొక్క వార్డుకి కేటాయించినట్లు తెలిపారు. పెట్రోల్ బంకు వద్ద నుంచి ఎస్‌బిఐ వరకు, ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి రాజ్ మహల్ వరకు సెంట్రల్ డివైడర్లు ఏర్పాటు చేసి లైటింగ్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్కుల అభివద్ధిని చేయదలచినట్లు ఆయన తెలిపారు.దాదాపు 174 పనులను మంజూరైన నిధులతో చేపడుతున్నట్లు వివరించారు. బైపాస్ రోడ్డుకి కూడా ముఖ్యమంత్రి ద్వారా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. వెలిగొండ ద్వారా రాళ్లపాడుకు నీటిని తీసుకొచ్చే కార్యక్రమం దాదాపు టెండర్ల దశలో ఉందన్నారు. కమిషనర్ ఎస్ మనోహర్ పాల్గొని ఎక్కడెక్కడ ఏ పనులు చేస్తున్నారో వివరించారు.

విలేకర్లతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి

రోడ్డు ప్రమాదాలు నివారించాలి : ఎస్‌పి

నెల్లూరు : జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకొనే ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు ఎస్‌పి సిహెచ్ విజయరావు ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఎస్‌పి కార్యాలయం నుంచి జిల్లా పోలీసు అధికారులతో పెండింగ్ కేసులపై వీడియోకాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. పోలీసు అధికారులనుద్దేశించి ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో నమోదు అవుతున్న ఫోక్సో, అనుమానాస్పద మరణాలు, తప్పిపోయిన కేసులు విచారణలు ఏఏ దశలో ఉన్నది అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో జిల్లాలో ఏదో ఒక ప్రాంతంలో చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పోలీసు తన విధులను చిత్త శుద్ధితో నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఫోక్సో, అను మానాస్పద మరణాలు, మిస్సింగ్ కేసులు పై సత్వరమే స్పందించాలన్నారు. అనంతరం ప్రతి మిస్సింగ్ కేసును పలుకోణాలలో అలోచించి, కీలక ఆధారంతో సేకరించి, ట్రేసింగ్ లో సైబర్, ఐటి కోర్ టీమ్ సిబ్బంది సహకారంతో సిసిటిఎన్ఎస్, ఐసిజెఎస్,ఐటిఎస్ఎస్ఒ మొదలైన సాంకేతికత ఆధారంగా శోధించాలని సూచించారు.

సింహాద్రికి పురస్కారం అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట

స్థానిక భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావుకి ప్రపంచ మానవహక్కుల సంస్థ సమాజసేవ పురస్కారంను శనివారం నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన ప్రపంచ మానవహక్కుల దినోత్సవ కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ ఎంసుబ్బారెడ్డి మాట్లాడుతూ సింహాద్రిరావు 4 దశాబ్దాల కాలంగా ఎయిడ్స్ రోగులకు, మానసిక వికలాంగులకు చేసిన వారికి చేసిన సేవను గుర్తించి అవార్డు అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ తనను అవార్డుకు ఎంపిక చేసినందుకు ప్రపంచ మానవహక్కుల సంస్థ అధినేతకు కృతజ్ఞతలు తెలుపుతూ తనకు 1999 సంవత్సరం నుండి ఇప్పటి వరకు 276 అవార్డులు వచ్చాయని 2006 అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా కూడా రాష్ట్రపతి అవార్డు అందుకోవడంతో తన జన్మ ధన్యమైందన్నారు. కార్యక్రమంలో నగర మేయరు పొట్లూరి స్రవంతి, జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రూ.85కోట్ల నిధులు మంజూరు

ప్రజాశక్తి-కొడవలూరు : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజ ఆధ్వర్యంలో కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ ప్రజల దాహార్తి తీర్చేందుకు జలమిషన్ అమృత్ 2.0 పథకం ద్వారా రూ.85 కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ పథకం ద్వారా సంగం నుంచి బుచ్చిరెడ్డిపాలెంకు పైపులైన్ ద్వారా నీటిని తీసుకువచ్చి బుచ్చిరెడ్డిపాలెంలో ఆరు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి వాటి ద్వారా ప్రజలకు మంచినీటిని సరఫరా చేస్తామని తెలిపారు. ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వం రూ.40 కోట్లు మన రాష్ట్ర ప్రభుత్వం రూ.45 కోట్లతో పనులు ప్రారంభించి బుచ్చిరెడ్డిపాలెం ప్రజల దాహార్తి తీరుస్తామన్నారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఎంతో కష్టపడి సాధించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ కోటంరెడ్డి లలిత రెడ్డి, కౌన్సిలర్లు యానాదిరెడ్డి, మల్లారెడ్డి, షకీలా బేగం, వైసిపి నాయకులు మోర్ల మురళి, మోర్ల భరత్ కుమార్, కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, టంగుటూరు మల్లారెడ్డి, బుచ్చి మండల వైసీపీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, తదితరులున్నారు.

ఆశా ఉద్యోగాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల ఉద్యోగాల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వైద్యాధికారిణి డాక్టర్ కల్పన ప్రకటనలో తెలియజేశారు. మండలంలో కంపసముద్రం 2, డిసిపల్లి 1, మర్రిపాడు 1, నందవరం 1, పల్లవోలు 1, పొంగూరు 1 ఆశా కార్యకర్తల ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల మహిళలు డిసెంబర్ 12 సాయంత్రం 5గంటలలోపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆయా గ్రామాలకు చెందిన కోడళ్ళు అయ్యి, పదవ తరగతి ఉత్తీర్ణులై, 25నుండి 45సంవత్సరాల లోపు ఉండాలని, వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, ఒంటరి మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆశా ఉద్యోగాలకు మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఆరోగ్య కేంద్రం డాక్టర్ వి.సురేష్‌బాబు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎఎస్‌పేట బిట్ 2 సచివాలయం పరిధిలో 1, గుడిపాడు సచివాలయం పరిధిలో 1, మొత్తం ఎఎస్‌పేట ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 2 ఉద్యగాలకు మహిళ అభ్యర్థులను దరఖాస్తు చేయమని కోరుతున్నట్లు తెలిపారు. మహిళలు 12వ తేదీ సాయంత్రం 5గంటల లోపు తమ దరఖాస్తును పిపిహెచ్‌సిలో అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9440489103, 8919518901 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-కావలి : స్థానిక విక్రమ సింహపురి యూనివర్సిటీ పి.జి. సెంటర్ కాలేజ్‌లో 1987-1989 బ్యాచ్ జంతుశాస్త్ర విభాగానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎం.ఎస్.సి. ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి చెందిన విద్యార్థులు కూడా పాల్గొన్నారు. సభకి అతిథిగా డాక్టర్ వి.శైలజ వ్యవహరించారు. కార్యక్రమానికి డాక్టర్ "నాగేంద్రప్రసాద్, ఆర్.గోపాల్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ విక్రమ సింహపురి కాలేజ్, కావలితోని అనుబంధాన్ని గుర్తుతెచ్చుకున్నారు. కావలిలో ఉన్నత విద్యను అభ్య సించడం వల్లే ఎంతో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డామని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఎం.ఎస్.సి. జువాలజీలో ప్రథమ స్థాయిలో నిలిచిన విద్యార్థికి, ఉత్తమ పేద విద్యార్థికి ఒక్కొక్కరికి పదివేలు చొప్పున ప్రతి సంవత్సరం రూ.20 వేల ఆర్థిక సాయాన్ని చేస్తామని తెలిపారు. అంతేకాక జంతుశాస్త్ర విభాగానికి మూడు సీలింగ్ ఫ్యాన్లు, మూడు చెస్ బోర్డులను, నాలుగు షటిల్ బ్యాట్స్‌ను విభాగాధిపతి డాక్టర్ వేములూరి శైలజకి అందజేశారు. అనంతరం ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, డాక్టర్ వేములూరి శైలజ, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, టీచింగ్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ జ్ఞానేశ్వర్‌తో చెంచలబాబు

ప్రజాశక్తి-ఉదయగిరి : తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు కోరారు. శనివారం తెలంగాణలోని టిడిపి కార్యాలయంలో అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను

చెంచలబాబుయాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గతంలో 2001లో రంగారెడ్డి జెడ్‌పి చైర్మన్‌గా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, అలాగే నెల్లూరు జెడ్‌పి చైర్మన్‌గా తాను పనిచేశామని గుర్తు చేసుకున్నారు. అనంతరం తెలంగాణలో జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నాయకత్వంలో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. హైదరాబాద్ అభివృద్ధికి హైటెక్ సిటీ నిర్మాణానికి టెక్నాలజీ అభివృద్ధికి నారా చంద్రబాబునాయుడు తీవ్రంగా కృషి చేశారని తెలిపారు. ఈ విషయాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని సూచించి పూర్వ వైభవానికి కృషి చేయాలన్నారు.

మాలకొండారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్‌లో సామాజిక కార్యకర్త, ముడిగండ్ల మాలకొండారెడ్డి, జన్మదినం సందర్భంగా శనివారం స్వచ్ఛంద సంస్థల నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యనిపుణులు మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు నేతృత్వంలో మాలకొండారెడ్డికి దుస్సాలువా, గులాబీమాలతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ మాలకొండారెడ్డి ఎన్నో సామాజిక, సేవా కార్యక్రమాలలో, చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఒక సాదాసీదా వ్యక్తిగా గర్వం లేకుండా, అనేక ఉద్యమాలలో పాల్గొంటున్నారని కొనియాడారు. అలాగే విద్యాహక్కు చట్టంపై, బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తూ, చైతన్య పరుస్తూ, ఉత్తేజ పరుస్తున్నారని, ప్రతి ఒక్కరితో సఖ్యతతో ఉంటూ అధికారుల వద్ద, మంచి గుర్తింపు మన్ననలు పొందారని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్ ఖాదర్ బాషా, మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్ మాట్లాడారు. గుండె వైద్య నిపుణులు, డాక్టర్ సుధీర్ కుమార్, దంత వైద్య నిపుణులు డాక్టర్ వినయ్ వినోద్ బాబు, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ, మొఘల్ సలీం బేగ్, హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘని బాషా, దేవరకొండ విజయ్, ప్రసాద్ రావు, ప్రభయ్య మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, అజామ్, హాస్పిటల్ సిబ్బంది, ఆనంద్, మాలతి సంధ్య, కృష్ణవేణి, రమణి, బ్రహ్మయ్య, తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాగులవరం పంచాయతీ అరుంధతీయవాడలో శనివారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఒ గోవిందరాజులు, ఎస్ఐ చిన్న బలరామయ్య, వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సర్పంచ్ రామారావు, నాయకులు మాలకొండ రెడ్డి, ఎంపిటిసి సుందర్‌రాజ్, మేకల శ్రీను, షమీవుల్లా, అధికారులు, తదితరులున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలోని ఇరువురు గ్రామంలోని బిసి కాలనీలో విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారి ఉన్నాయి. విద్యుత్ స్తంభాలు ఎన్నో సంవత్సరాల క్రిందటి అవ్వడం వల్ల అవి పాతబడి పూర్తిగా శిథిలావస్థలో చేరి ఎప్పుడైనా విరిగిపోయే ప్రమాదంలో ఉన్నాయి. విద్యుత్ తీగల అయితే కిందకు వేలాడుతూ ఉన్నాయి. ఈ సమస్యలపై విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా వారివద్ద నుండి స్పందన రాకపో వడం శోచనీయమని గ్రామస్తులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదాల నుండి రక్షించాలని కోరారు.

నగదు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : అయ్యప్ప స్వామి భక్తులకు ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారి పూజా సామాగ్రి నగదును అందజేశారు. శనివారం స్థానిక వైసిపి క్యాంప్ కార్యాలయంలో అయ్యప్ప స్వామి భక్తుల దీక్షలు పూర్తి చేసుకొని ఆదివారం స్వామి దర్శనార్థం శబరిమలై వెళ్లేందుకు పూజా సామాగ్రికి అయ్యే ఖర్చుల నగదును స్వాముల వారు అందజేశారు.

బాలికలు స్వయం కృషితో ఎదగాలి

- సిఐటియు జిల్లా మహాసభల సాంస్కృతిక కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఎవరిపై ఆధారపడకుండా స్వయం శక్తితోనే తమ పిల్లలు పైకి ఎదగాలనే భావనతో తల్లిదండ్రులు ఉంటారని, పిల్లలు బాగా చదువుకొని స్వయం కృషితో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ వెంకటరమణమ్మ పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని త్రి కోటేశ్వర కళ్యాణ మండపంలో ప్రజానాట్య మండలి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా 11వ మహాసభలు సాంస్కృతిక మేళా రెండో రోజు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. జిల్లా మహాసభల అధ్యక్షుడు జి వి శివప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగుల సమస్యలపై వారి హక్కుల కోసం పోరాడేది ఒక్క ఈ సిఐటియు అని తెలియజేశారు. ప్రస్తుతం భారతదేశంలో నిరుద్యోగ యువత ఎక్కువగా ఉందని తెలిపారు. విద్యార్థులు పెద్దపెద్ద చదువులు చదువుకుని విజ్ఞానాన్ని పెంచు కోవాలని తెలిపారు. విజ్ఞానంతో పాటు ఆ

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ

విద్య బతుకుదెరువుకు ఉపయోగపడాలనేదే సిఐటియు అభిప్రాయమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు టివిఐస్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎందుకంటే ఆత్మకూరు పట్టణానికి ఒక చరిత్ర ఉందని, అక్షరాస్యత ఉద్యమంలో గానీ సారా వ్యతిరేక ఉద్యమంలో గానీ కళారూపాలలో చాలా చైతన్యం వచ్చిందన్నారు.

కళారూపాలతో వేదికను అలరించిన విద్యార్థులు

రెండవ రోజు సాంస్కృతిక మేళా ఆత్మకూరు పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో కళా ప్రదర్శనలు నిర్వహించా రు. తొలుత ఆత్మకూరు ప్రజానాట్యమండలి వారితో పాటలు, మండలంలోని జెడ్‌పి పాఠశాల, ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, మేదా ఇంగ్లీష్ మీడియం స్కూల్, వెస్ట్ హై స్కూల్ ఆత్మకూరు, బాలిక హాస్టల్, ఎస్‌సి బాలుర హాస్టల్, బిసి బాలికల హాస్టల్ విద్యార్థులతో గ్రూప్ డ్యాన్సులు, నాటికలు, భజనలు వివిధ కళారూపాలతో సభ వేదికను విద్యార్థులు అలరించారు. ఈ సాంస్కృతిక మేళా కూడా తుపాన్ కారణంగా ఎడతెరపిలేని వర్షాలు ఈదురు గాలులతో వాతావరణం ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాలల ప్రోత్సాహించి కళావేదిక వద్దకు తీసుకువచ్చి సాంస్కృతిక మేళాను విజయవంతం చేశారు. సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొని కళావేదికను నృత్యాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంఘాని, జిల్లా కోశాధికారి రైతు సంఘం నాయకులు గంట లక్ష్మీపతి, సిపిఎం మండల నాయకులు ఎం.నాగేంద్ర, ఆళ్ల హజరత్తయ్య, కళాకారుడు కె.కృష్ణయ్య, జెవివి నాయకులు హరికృష్ణ, సుమన్, షుకూర్ గద్దర్ బాబు, నూతలపాటి పెంచలయ్య, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు సుబ్బయ్య, రామ్మోహన్ రెడ్డి, గవర్నమెంట్ హైస్కూల్ తెలుగుటీచర్ ప్రసాద్, పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తుపాన్ ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

- వరదలపై అధికారులతో విక్రమ్‌రెడ్డి ఆరా

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్

పెన్నానది పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో అధికారులు దృష్టి సారించాలని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి తెలిపారు. మాండూస్ తుపాన్ కారణంగా సోమశిల జలాశయానికి వస్తున్న వరదలు నీటి విడుదలపై శనివారం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అధికారులతో ఆరా తీశారు. పెన్నానది నీటి విడుదల ఎటువంటి నష్టం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రెవెన్యూ పోలీసు శాఖలతో పాటు స్థానిక జెడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో నియోజకవర్గంలో ఎలాంటి వరద నష్టం సంభవించకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను సూచించారు. జిల్లాపై మాండూస్ తుపాను ప్రభావం చూపుతున్న నేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా అధికార యంత్రాంగంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల మధ్య వాగులు పొంగే అవకాశాలు ఉన్నందున ఆయా గ్రామాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని సూచించారు. పెన్నా పరివాహక సంబంధించి, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని రెవెన్యూ యంత్రాంగం నిఘా ఉంచాలని ఆయన సూచనలు జారీచేశారు. మాండూస్ తుపాన్ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలో స్థానికంగా ఉన్న అధికారులు అప్రమత్తంగా ఉండి స్థానిక ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో ఎలాంటి వరద నష్టం, ఇబ్బందులు లేకుండా దృష్టి సారించాలని విక్రమ్ రెడ్డి తెలియజేశారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు : నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై అల్లంపాడు క్రాస్‌రోడ్డు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొని మతి స్థిమితం లేని వ్యక్తి (55) మృతి చెందాడు. మృతుడు రెండు రోజులుగా భిక్షాటన చేసుకుంటూ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే ఎస్ఐ రాజేష్, ఎస్ఐ శ్రీనివాసుల రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రయివేట అంబులెన్స్‌లో ఆత్మకూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. పోలీసులు గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నేటి నుంచి ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-అల్లూరు : గ్రామాల్లో శానిటైజేషన్‌పై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని శనివారం ఎంపిడిఒ శ్రీదేవి వెల్లడించారు. మాండూస్ తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసిన కారణంగా వరద నీరు అధికంగా ప్రవహించిందన్నారు. ఈ నేపథ్యంలో డ్రెయిన్లు, బావులను పూడిక తీయించి శానిటైజేషన్ చేయాలని వివరించారు. తద్వారా ప్రజలకు విష జ్వరాలు సోకే అవకాశం ఉన్నందున గ్రామాలలో

దోమల ముందు పిచికారీ చేసి మురుగు ప్రదేశాలలో బ్లీచింగ్, సున్నాలను చల్లిస్తామని తెలియజేశారు. ఇందుపూరు, పురిణి గ్రామాలలో విపరీతమైన గాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపడి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడగా వెంటనే ఆ సమస్యను పరిష్కారం చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ముమ్మరంగా శానిటైజేషన్ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆదివారం నుంచి అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా అందరూ పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ తుపాను కారణంగా గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా సర్పంచులు, స్థానిక నాయకుల సహకారంతో వీధులలో నీరు నిల్వ లేకుండా, రోడ్లపై బురద లేకుండా చూసుకోవాలన్నారు.

గ్రామ రెవెన్యూ నూతన కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు మండల నూతన కార్యవర్గ సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో అధ్యక్షుడిగా అలహరి

పార్థసారథి, ఉపాధ్యక్షుడిగా నక్క బాల నరసింహ, కార్యదర్శి పివి నాగ సతీష్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా ప్రళయ కావేరి గిరిబాబు, కోశాధికారి రావూరి దొరసాని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు రెవెన్యూ అధికారుల సమస్యలపై పరిష్కారానికి వారు పోరాడుతారని తెలిపారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, సిబ్బంది తదితరులున్నారు.

ఆత్మకూరు అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అందరి భాగస్వామ్యం అవసరమని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్ గార్డెన్స్ వేదికగా ఉన్నతస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల్లో ఉన్నతస్థాయి వ్యక్తులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రక్షణశాఖ మంత్రి సాంకేతిక సలహాదారుడు గుండ్రా సతీష్‌రెడ్డి, సీడ్స్‌సంస్థ వ్యవస్థాపకులు, ఎంజిఆర్ ఫౌండేషన్ సభ్యులు ఆర్.చంద్రమౌళేశ్వరరెడ్డి, నుడా వైస్ చైర్మన్ టి.బాపిరెడ్డి, ఆత్మకూరు ఆర్‌డిఒ ఎస్.కరుణ కుమారి, ప్రజాప్రతినిధులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆత్మకూరు నియోజకవర్గం ప్రధానంగా అభివృద్ధి సాధించేందుకు, భవిష్యత్తు తరాల వారి కోసం అవసరమైన మౌలిక సదుపాయల కల్పనకు, విద్యా, ఉపాధి అవకాశాలు, సాంకేతిక నైపు ణ్యం, వ్యవసాయం, పారిశ్రామికంగా ఆత్మకూ రును అభివృద్ధి చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం "ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం"కు అంకుర్పారణ చేశారు. ఈ "ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం"కు లోగోను రక్షణశాఖ మంత్రి సాంకేతిక సలహాదారుడు డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి ఆవిష్కరించారు. వివిధ విభాగాలకు చెందిన ఉన్నతస్థాయి అధికారులు, పలురంగాలలో ఉన్న మేధావులు, ప్రజాప్రతినిధులతో చర్చా వేదిక మీద చర్చించారు. అనంతరం రక్షణశాఖ మంత్రి సాంకేతిక సలహాదారుడు గుండ్రా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ముఖ్యంగా నియోజకవర్గం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నందున ఆ దిశగా అందరం సమిష్టిగా కృషి చేయాలని, దానికి అందరి సహకారం ఉంటుందని, ప్రస్తుతం ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో మెట్ట ప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలు, దాతత్వ వేత్తలు, స్థానిక ప్రజాసంఘాల నాయకులు సమిష్టి సహకారంతో వెనుకబడిన ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఆధ్వర్యంలో ఎడిఎఫ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో నిలిపేందుకే వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులతో, ఉన్నతస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో ఈ ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు చేశామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి జాతీయ రహదారుల అనుసంధానం ఉన్న క్రమంలో పారిశ్రామికంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇందుకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి కోసం కోరినట్లు పేర్కొన్నారు. మాజీమంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరున ఇప్పటికే నియోజకవర్గ కేంద్రంగా బస్టాండ్ నిర్మాణాన్ని ప్రారంభించామని, నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనుల కోసం ఎడిఎఫ్‌కు తమ కుటుంబం తరఫున రూ.10కోట్లు కేటాయిస్తున్న ట్లు తెలియజేశారు. ఎడిఎఫ్‌కు రాజ్‌దీప్ ఎనర్జీస్ ప్రయివేట్ లిమిటెడ్ వారు రూ.15 లక్షల నిధులు అందజేస్తామని ప్రకటించారు. అదే విధంగా ఆక్వాయిరీస్ క్యాపిటల్ సంస్థ నుండి అజయ్ రూ.25 లక్షలు అందజేస్తామన్నారు. యుఎస్‌ఎలో ఉంటున్న సుబ్బారెడ్డి, రామిరెడ్డి శ్రీనివాసులరెడ్డి తమ వంతుగా ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎఐ రీజనల్ ఆఫీసర్ ఆర్ కె సింగ్, డిఎంహెచ్‌ఒ ఎం.పెంచలయ్య, పట్టణ ప్రముఖ వైద్యులు జి.సుధాకర్‌రెడ్డి, ఎఫ్ఎస్ ఎంఇ నేషనల్ ప్రెసిడెంట్ ఎపికె రెడ్డి, శ్రీసిటి ఫౌండర్, ఎమ్‌డి రవీంద్రా సన్నారెడ్డి, డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి, డిఇఒ వివిఎస్ సుబ్బారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి-అల్లూరు : మాండూస్ తుపాన్ ప్రభావంతో ఈదురు గాలులు భీభత్సంగా వీయడంతో శనివారం మండలంలోని ఇస్కపల్లి, ఎర్రపుగుంట, ఇందుపూరు, పురిణి గ్రామాలలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్తుకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తుపాన్ తీరం దాటే క్రమంలో గాలి వర్షం కారణంగా పలు విపత్తులు చోటు చేసుకున్నాయని గ్రామస్తులు వివరించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ కో రూరల్ ఎఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ మా సిబ్బందితో కలిసి తక్షణమే సహాయక చర్యలు చేపట్టామని తెలియజేశారు. గ్రామాలలోనూ, పొలాల్లోనూ విద్యుత్ స్తంభాలు పడిపోయాయని వెంటనే వాటి మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలోని ఇరువురు గ్రామ సచివాలయ పరిధిలోని నార్త్ కొండయ్య పాలెంలో మాండూస్ తుపాన్ ప్రభావం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మహిళా పోలీస్ షేక్ కైరున్ బి సయ్యద్ సూచించారు. మాండూస్ తుపాన్ ప్రభావం నెల్లూరు జిల్లాపై తీవ్రంగా ఉండడం వల్ల పశువుల కాపరులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని కోరారు. కార్యక్రమంలో నార్త్ కొండాయపాలెం సర్పంచ్ కాలే రమణమ్మ పాల్గొన్నారు.

రాకపోకలకు అంతరాయం

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలో శుక్ర, శనివారాలు కురిసిన భారీ వర్షాల కారణంగా పిల్లి వాగు తెగిపోవడంతో ఇరు గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి. మండలంలోని చవట పుత్తేడు, శ్రీరామపురం (పెద్ద పుత్తేడు) గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇరు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగు దాటి ఎందుకు తాత్కాలికంగా పైపులను వేసి వాటిపై గ్రావెల్ తోలి రాకపోకలు సాగేయని తెలిపారు. భారీ వర్షాల కారణంగా పిల్లివాగు ఉధృతంగా ప్రవహించడంతో పోసిన గ్రావెల్ కొట్టుకోపోవడంతో రాకపోకలకు నిలిచి

జిల్లాలో కుండపోత వర్షం..

పోయాయని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టి సాధించి బ్రిడ్జిని నిర్మించేందుకు చరవ చూపాలని కోరుకుంటున్నామన్నారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలు

ప్రజాశక్తి-అల్లూరు : మాండూస్ తుపాను బంగాళాఖాతంలో కేంద్రీ కృతమై తీరం దాటిన నేపథ్యంలో అధికంగా వర్షాలు కురుస్తూ ఉండడంతో శనివారం మండలంలో పలుచోట్ల పంట పొలాలు నీట మునిగాయి. పలు చెరువులు, వాగులు, కాలువలు నిండుకుండల్లా తయారై ఉధతంగా ప్రవహిస్తుండంతో పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. పైఎత్తు నుండి లోతట్టు ప్రాంతాలకు వరద నీరు పోటెత్తడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు తెలిపారు. ఒకవైపు వర్షం మరోవైపు చలిగాలులు వీస్తూ ఉండడంతో నాట్లు వాయిదా వేసు కోవడం జరిగిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.

తుపాన్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చిరమన సచివాలయం పరిధిలోని చిరమన గ్రామంలో శనివారం తుపాన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు చిరమన గ్రామ రెవెన్యూ కార్యదర్శి హాజరత్తయ్యా తెలిపారు. గ్రామంలో వర్షం వల లోతట్టు ప్రాంతాలకు వెళ్లరాదని, వర్షానికి తడిసి, ఆరోగ్య సమయాలు తెచ్చుకోవద్దని ఆయన తెలుసుకోవద్దని తెలిపారు. ఉదయం నుంచి వర్షం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గ్రామంలోని కాలనీలు తదితర ప్రాంతాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం అధికారులు, గ్రామస్తులు తదితరులున్నారు.

నాలుగు గొర్రెలు మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు : మాండూస్ తుపాను ప్రభావం వల్ల వీచిన గాలులతో విద్యుత్ వైర్లు తెగిపడి షాక్‌తో నాలుగు గొర్రెలు మృత్యువాత పడిన ఘటన మండలంలోని కృష్ణం రాజుపల్లి దక్షిణ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. మాండూస్ తుపాను ప్రభావంతో గాలులు బలంగా వీచడం వల్ల విద్యుత్ తీగల తెగిపడి అక్కడే ఉన్న గొర్రెలపై పడడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలుపుతున్నారు. గొర్రెలు మేపుకొని జీవనం సాగించే అతనికి జీవనాధారమైన గొర్రెలు చనిపోవడం అతనికి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని పేర్కొంటున్నారు. విద్యుత్ తీగలు పాత స్తంభాల గురించి విద్యుత్ శాఖకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా..చలనం లేకుండా ఉండి పోయారని తెలిపారు. జీవనాధారమైన గొర్రెలు పోగొట్టుకున్న సిరి బోయిన తిరుపాలును ప్రభుత్వం ఆదుకొని తగిన విధంగా తోడ్పాటు అందించాలని కోరుతున్నామన్నారు.

ప్రమాదవశాత్తు రెండు గేదెల మృతి

ప్రజాశక్తి-దగదర్తి : విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు విద్యుత్ తీగలు తెగి పైనపడడంతో గేదెలు అక్కడికక్కడ మృతి చెందిన ఘటన మండలంలోని కొత్తపల్లి కౌరగుంట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు కథనం మేరకు.. గ్రామానికి చెందిన మంద రమేష్ తన గేదెలను రోజువారీగా గేదెలను మేపుకునేందుకు ఖాళీ స్థలంలోకి తోలుకోబాగా ఈదురు గాలులు వీచడంతో ఒక్కసారిగా విద్యుత్‌తీగ తెగి గేదెలపై పడి పోవడంతో అక్కడకక్కడ మతి చెందాయన్నారు. ఈ గేదెల విలువ రూ.1,60,000 ఉన్నాయని తెలిపారు. విద్యుత్ వైర్లు కిందకి వేలాడుతున్నాయని విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోక పోవడంతో ఈ సంఘటన చోటు చేసుకుందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలోని కిందకి వేలాడుతున్న వైర్లు అన్ని సరిచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కోవూరు : విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని ఇనమడుగు గ్రామం దళితవాడలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. ఇనమడుగులోని దళితవాడకు చెందిన దారా శ్రీనివాసులు (30) కురుస్తోన్న వర్షాలు గాలికి చెట్లు విరిగి విద్యుత్ తీగలు తెగి శ్రీనివాసులుపై పడ్డాయి.దాంతో అతను అక్కడికక్కడే మతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. వెంటనే విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ప్రజాశక్తి-జలదంకి : మాండూస్ తుపాన్ ప్రభావం వల్ల మండలంలో శనివారం ఎడతెరిపిలేని వర్షం కురిసింది. శనివారం ఉదయం నుంచి తీవ్రమైన చలిగాలులతో పాటు భారీ వర్షం పడింది. వర్షం కారణంగా వరినాటులు, మినుమ చేలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పొలాలల్లో నీరు నిలిసిపోవడంతో పలుచోట్ల నారుమల్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రోడ్లపై వర్షపు నీరు నిల్వచేరి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండలలోని తిమ్మసముద్రం రోడ్డులోని గోపన్నపాలెం వద్ద ఊళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇళ్లలోని ప్రజలు బిక్కుబిక్కుమని కాలం వెల్లబుచ్చుతున్నారు.

చేతికందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్

- విద్యుత్ షాక్‌తో మేక మృతి

ప్రజాశక్తి-కొడవలూరు

బుచ్చిరెడ్డి పాలెం విద్యుత్ శాఖ అంతులేని నిర్లక్ష్య ధోరణ చూపుతుంది. వర్ష కాలంలో కనీస జాగ్రత్తలు తీసుకోవాల్సిన అత్యవసర శాఖ కనీస చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతుంది. తాజాగా నగర పంచాయతీలోని శాంతినగర్లో మేకకు షాక్ కొట్టిన ఘటన చోటుచేసుకుంది. రెండు మేకలు తప్పించుకోగా మరో మేక మాత్రం షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మత్యువాత పడింది.మరోపక్క ట్రాన్స్‌ఫార్మర్ చిన్న పిల్లలకు కూడా అందే ఎత్తులోనే ఉన్నాయి.అదే వర్ష కాలంలో కానీ మామూలు సమయంలో కానీ చిన్న పిల్లలు, వృద్ధులు తాకితే వారు కూడా మత్యువాత చెందాల్సిన పరిస్థితి ఉంది.దీనిపై స్థానిక అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఇటువంటి ఘటనలు మరోసారి పునరుద్ధరణ కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

అన్నదాతల్లో 'మాండూస్' ఆందోళన

ప్రజాశక్తి-నెల్లూరు

మాండూస్ తుపాన్ ప్రభావం జిల్లాలోని అన్నదాతలను ఆందోళనలకు గురిచేస్తుంది. శుక్రవారం ఉదయం నుంచి రెండు రోజులుగా వనలు కురుస్తున్నాయి. జిల్లాలో రైతాంగం ఇప్పటికే వరినాట్లు ప్రారంభించింది. వనలు కురవడం మూలానా అనేక గ్రామాల్లో వరినాట్లు నీట మునిగాయి. వరినాట్లు నీట ముగిపోయిన కారణంగా ఎక్కడ కుళ్ళిపోతుందో అన్న ఆందోళన రైతాంగం కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. విడవలూరు ప్రాంతంలో తుపాన్ కారణంగా వరదనీటితో నారుమళ్ళు నీట మునిగి చెరవులను తలపిస్తున్నాయి. ఇదిలా ఉంటే సోమశిల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరడంతో ఇరిగేషన్ అధికారులు ఆరు గేట్లు ఎత్తివేసి పెన్నాకు నీటిని విడుదల చేశారు. సోమశిల ప్రాజెక్టుకు సంబంధించిన కాలువ పొంగి పొర్లుతుండటంతో చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వర్షపు నీరు భారీగా చేరడంతో మనుబోలు ప్రాంతంలో వరద నీటి ప్రవాహానికి కల్వర్టు దెబ్బతినడంతో కాగితాలపూరు రోడ్డుకు గండి పడింది.ఇక నగరంలోని 16వ డివిజన్ ప్రాంతంలో వర్షపు నీరు మోకాళ్లలోతులో రహదారులపై నిలిచిపోయింది. శ్రామిక నగర్ ప్రాంతంలో ఇళ్లలోకి నీరు చేరడంతో ఆ ప్రాంత ప్రజలు ఏ సమయంలో ఏమి జరుగుతుందో అన్న భయంతో తమ ప్రాణాలను అరచేతిలో పట్టుకొని జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి చేస్తామంటూ మరో ప్రక్క అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ పే అండ్ ప్లే విధానం అమలు చేసేందుకు వేగంగా అడుగులు వేస్తుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల క్రీడలు కనుమరుగవుతాయని, ముఖ్యంగా గ్రామీణ క్రీడలు కనుమరుగవు తాయని డివైఎఫ్ఐ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉపసంహరించు కోవాలని, లేని పక్షంలో జిల్లా పర్యటనలో భాగంగా నగరానికి రానున్న క్రీడా శాఖ మంత్రి రోజాను అడ్డుకుంటామని ప్రభుత్వానికి డివైఎఫ్ఐ, క్రీడాకారులు హెచ్చరికలు చేశారు. పొదలకూరు మండలం, ప్రభగిరి పట్నం ప్రాంతంలోని కిసాన్ క్రాఫ్ట్ పరిశ్రమ యాజమాన్యం అక్రమంగా కార్మికులను తొలగించింది. ఈ సమాచారం తెలుసుకున్న సిఐటియు జిల్లా నాయకులు కార్మికులకు మద్దతుగా నిలిచారు. పరిశ్రమలో అక్రమంగా తొలగించిన కార్మికులను యాజమాన్యం తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసింది. కార్మికులతో ప్రదర్శనగా డిప్యూటి కమీషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంకు చేరుకొని కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఆత్మకూరు పట్టణంలో రెండు రోజుల పాటు సిఐటియు జిల్లా మహాసభలు నిర్వహించేందుకు రంగం సిద్ధం అయింది. క్రమంలో జిల్లా వ్యాప్తంగా సిఐటియు జిల్లా మహాసభ లకు అధిక సంఖ్యలో కార్మికులు, కర్షకులు హాజరై విజయవంతం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ మహాసభల్లో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాటం చేసేందుకు అనువుగా తీర్మానాలు, చర్చలు నిర్వహించనున్నారు. నగరంలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఎస్ఇబి అధికారులు నిర్వహించిన దాడుల్లో కేజీల కొద్ది గంజాయిని సీజ్ చేస్తున్నారు.

దీ
క్ష
ణం

కోవూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 514 / 2022
O.S.No. /
ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, దువ్వూరు,
Rep.by its మేనేజరు – పిటిషనరు / వాది
Vs
M/s. రోజా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, సిద్ధీపురం,
రెప్.బై. 1. వాసిపల్లి కవిత (సెక్రటరీ) మరియు
9 మంది సభ్యులు – రెస్పాండెంట్స్/ప్రతివాదులు
నోటీసు
To,
R1. వాసిపల్లి కవిత, భర్త నాగిరెడ్డి,
R2. జెనిగళ్ళ సుజన, భర్త వెంకట రమణయ్య,
R3. మెట్టుకూరి నీరజ, భర్త మాధవయ్య,
R5. భీమవరపు రాధిక, భర్త శీనయ్య,
R9. నందూరి మనోజ, భర్త కోదండయ్య,
R10. దేగా రాజేశ్వరమ్మ, భర్త గోపాలయ్య,
పై వారు అందరి అడ్రస్సు సిద్ధీపురం గ్రామం, సంగం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
మీపై పై పిటిషనరు కోవూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో దావా వేసియున్నారు. సదరు దావా నంబరు కావడములో జరిగిన ఆలస్యమును మన్నించి సదరు దావాను నెంబరు చేయవలసినదిగా కోరుచూ దాఖలు చేసిన పై నెంబరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తము తే15-12-2022దిన వాయిదా వేయబడి ఉన్నది. కనుక మీరు ఆ రోజు పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలును తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
కె.వి. సుబ్బారెడ్డి, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.